క్లుప్తంగా

ఓటరుగా నమోదు చేసుకోండి

ఆదిలాబాద్‌రూరల్: పద్దెనిమిదేళ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకునేలా అధికారులు వారికి అవగాహన కల్పించాలని డీపీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ రూరల్ ఎంపీడీవో సమావేశ మందిరంలో ఆదిలాబాద్ రూరల్, మావల మండలాల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పన్నుల వసూళ్లను ఈనెల ఖారులోగా 50 శాతం పూర్తి చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. పంచాయతీకి సంబంధించిన కరెంట్ చార్జీలను ఏ నెల ఆ నెలలోనే చెల్లించాలన్నారు. ప్రతి జీపీలో ఐదు కమ్యూనిటీ సోక్ పిట్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రావ్, ఎంపీవోలు ఆనంద్, కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మహిళలకు కుక్కర్ల పంపిణీ



కుక్కర్‌ను అందజేస్తున్న సాయిమౌన రెడ్డి

కైలాస్‌నగర్: ఆదిలాబాద్‌లోని రిక్షాకాలనీ, రాంనగర్ కాలనీల్లో మంగళవారం కేఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుక్కర్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ కంది శ్రీనివాసరెడ్డి సతీమణి సాయి మౌనారెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీటిని అందజేశారు. నియోజకవర్గంలోని ప్రతీ ఇంటికి కుక్కర్‌ను అందజేస్తామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. నాయకులు ముడుపు నళినిరెడ్డి, మంగేష్ పాల్గొన్నారు.

బ్యాంక్ అధికారులకు నివాళి



నివాళులర్పిస్తున్న ఉద్యోగులు, గ్రామస్తులు

తాంసి: మండలంలోని కప్పర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో క్యాషియర్ శివకృష్ణ, భీంపూర్ బ్యాంక్‌లో క్యాషియర్ కోటేశ్వర్‌రావు మహారాష్ట్రలోని చిక్కల్‌ధార వద్ద లోయలో కారు పడి ఘటనలో మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం ఆయా బ్యాంక్‌లో సిబ్బంది, గ్రామస్తులు వారి మృతికి సంతాపంగా నివాళులర్పించారు. భీంపూర్ శాఖ మేనేజర్ రాజేష్ తిరోలి, కప్పర్ల మేనేజర్ శ్రీధర్, సర్పంచులు సదానంద్, లింబాజీ, వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ మహేందర్, ఖాతాదారులు ఉన్నారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన



స్వచ్ఛభారత్ లోగో ఆకారంలో విద్యార్థులు

జైనథ్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులకు సోమవారం స్వచ్ఛభారత్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవా పేరిట కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలను ఎంపీవో వెంకటరాజు, అధికారులు వివరించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగాలకు దూరంగా ఉండవచ్చునని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ లోగో ఆకారంలో వలయంగా ఏర్పడి ప్రత్యేకతను చాటారు. ప్రిన్సిపాల్ జావెద్, పంచాయతీ కార్యదర్శి ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి మేజర్ పంచాయతీ, కేస్లాపూర్‌లో స్వచ్ఛతా హీ సేవా నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. మేజర్ గ్రామపంచాయతీ ఈవో సంజీవ్‌రావు, కేస్లాపూర్ పంచాయతీ కార్యదర్శి మహ్మద్ మోతేశాం, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తాంసి: వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భీంపూర్ వైద్యాధికారి నిఖిల్‌రాజ్ సూచించారు.మంగళవారం డ్రై డే సందర్భంగా గిరిగాంలో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి పలు సూచనలు చేశారు. హెచ్ఈవో జ్ఞానేశ్వర్,సూపర్‌వైజర్ గంగాధర్ ఉన్నారు.

నూతన కార్యవర్గం

బోథ్: మండలంలోని పట్నాపూర్ గ్రామంలో ఆదివాసీ సేన మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆడె పొల్లన్న, ఉపాధ్యక్షులుగా గొడం జుగాది రావు, కొడప విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా నైతం కేశవ్ రావు, సహయ కార్యదర్శిగా నల్లాల శ్రీనివాస్, కోశాధికారిగా మడావి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ఆత్రం సుంగన్న, కనక శ్యాంరావ్, దశరథ్, ఆత్రం దేవ్‌రావ్, సలహాదారుగా భీం రావ్, గంగారాం, సుదర్శన్ ఎన్నికయ్యారు.



బొప్పాయి ఆకృతిలో వినాయకుడు

నార్నూర్: మండలంలోని జామ్‌డా బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణలో బొప్పాయి పండు వినాయకుడి రూపంలో దర్శనమిచ్చింది. విద్యార్థినులు, హెచ్ఎం చౌహాన్ నెహ్రు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు.



తాంసిలో గణేశ్ విగ్రహం వద్ద భక్తుల పూజలు

కొలువుదీరిన గణనాథులు

ఇంద్రవెల్లి/సిరికొండ/నేరడిగొండ/తాంసి/బోథ్/బేల: వినాయక నవరాత్రోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా వాడవాడలా వివిధ రూపాల్లో గణనాథులు కొలువుదీరాయి. నిర్వాహకులు మండపాలను అందంగా తీర్చిదిద్ది గణనాథులను ప్రతిష్ఠించగా, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంద్రవెల్లి మండలకేంద్రంలోని బజార్‌గల్లి, దనోరా(బి) గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రత్యేక పూజలు చేశారు. వినాయక నవరాత్రోత్సవాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. నేరడిగొండలో బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ తన నివాసంలో కుటుంబ సమేతంగా వినాయకుడిని ప్రతిష్ఠించి పూజలు చేశారు. వినాయకుడి ఆశీర్వాదంతో ప్రజలు బాగుండాలని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. బేల, తాంసి, భీంపూర్, సిరికొండ, బోథ్ మండలాల్లో గణపతి విగ్రహాల వద్ద ప్రజలు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.



బోథ్: చైతన్య గణేశ్ మండలి వద్ద గణనాథుడు



సిరికొండలో గణనాథుడు



నేరడిగొండ: పూజలో అనిల్ జాదవ్ దంపతులు



సొనాల రామాలయంలో మట్టి గణపతి



బేలలో



కేస్లాగూడలో నెలకొల్పిన గణేశ్ విగ్రహం



ఇంద్రవెల్లిలో..

ఆది దేవుడికి పూజలు

కైలాస్‌నగర్: జిల్లా కేంద్రంలోని జెడ్పీ ప్రాంగణంలో పంచాయతీరాజ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మండపంలోని గణనాథున్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ కుష్బూ గుప్తా, ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ దంపతులు దర్శించుకున్నారు. సోమవారం రాత్రి ఆది దేవుడికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పూజల్లో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ దంపతులు

21న అండర్-14 జిల్లాస్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలు

గుడిహత్నూర్: మండలంలోని మన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 21న జిల్లాస్థాయి అండర్-14 వాలీబాల్ బాలికల క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంతారావ్, పాఠశాల పీఈటీ వెంకటరమణ ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 1, 2010 తర్వాత జన్మించిన బాలికలు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. సంబంధిత వయసు ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్‌తో పోటీల కన్వీనర్ వీణ, ఆర్గనైజర్ వెంకటరమణకు అదే రోజు ఉదయం10 గంటల వరకు రిపోర్టు చేయాలని సూచించారు. వివరాలకు 9441544083 నెంబర్‌కు ఫోను ద్వారా సంప్రదించాలని తెలిపారు.

కొనసాగుతున్న దీక్షలు

బోథ్: బోథ్‌ను డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న దీక్షలు సోమవారానికి 66వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో హనుమాన్ యూత్ సభ్యులు కూర్చున్నారు. బోథ్‌ను డివిజన్ చేసే వరకు తమ ఉద్యమాన్ని ఆపబోమని సాధన సమితి సభ్యులు పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో హరియాలి తీజ్ వ్రతపూజ

ఆదిలాబాద్: జిల్లాకేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో సోమవారం మహిళలు భక్తిశ్రద్ధలతో హరియాలి తీజ్ వ్రతపూజ నిర్వహించారు. ఇందులో భాగంగా శివపార్వతులను పూజించారు. మహిళలు ఉపవాసం చేపట్టి పూజలు నిర్వహించి, తమ భర్తలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. అర్చకుడు శశిభూషణ్ మహారాజ్, తదితరులు ఉన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇచ్చోడ: విశ్వకర్మల అభివృద్ధి కోసం పీఎం విశ్వకర్మ పథకాన్ని అమలు చేస్తామని ప్రధాని మోదీ ప్రకటించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని సిరిచెల్మలో మంగళవారం ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. బీజేపీ నాయకులు తృప్తి మహేశ్, విశ్వకర్మ నాయకులు ఉన్నారు.

కళాకారులు సత్తా చాటడం అభినందనీయం

- ఎమ్మెల్యే జోగు రామన్న

కైలాస్‌నగర్: సినిమా ఇండస్ట్రీలో తెలంగాణ కళాకారులు సత్తా చాటడం అభినందనీయమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. తెలంగాణ టీవీ, సినిమా, డాన్సర్స్ అసోసియేషన్, తెలంగాణ ఫిలిం డాన్స్ అండ్ డాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన దశాబ్ది వేడుకల్లో నైపుణ్యం ప్రదర్శించిన కళాకారులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. జిల్లా కళాకారులు మిట్టు దత్తు, కొంకటి శ్రావణ్‌కుమార్, కల్లేపెల్లి పవన్ కళ్యాణ్, రాజేష్, మహతి ఎంపికవ్వగా వారిని మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆయన అభినందించారు. కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అందుకు అనుగుణంగానే వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.



కళాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

దళితుల అభ్యున్నతికి కృషి

బేల: దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే జోగు రామన్న పేర్కొన్నారు. మండల కేంద్రంలో దళితబస్తీ పథకం కింద దహెగాం రెవెన్యూ శివారులోని 8 ఎకరాల భూమికి (బేలకు చెందిన పసుల రాజమ్మ, సింద్రే రాధబాయి, యముర్లవార్ మంగళకు) ముగ్గురు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండున్నర ఎకరాల చొప్పున భూమి పట్టాలను మంగళవారం అందజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, బీఆర్ఎస్ నాయకులు జక్కుల మధుకర్, ఠాక్రే గంభీర్, ఇంద్రశేఖర్, కొడే విపిన్ పాల్గొన్నారు.

'వంద రోజుల్లో గ్యారంటీ పథకాల అమలు'

ఇచ్చోడ: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు రాథోడ్ ప్రకాశ్ అన్నారు. మండలంలోని చించోలి, మేడిగూడ గ్రామాల్లో సోమవారం పర్యటించి పథకాలపై ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువవికాసం, చేయుత తదితర ఆరు పథకాలను పార్టీ అధికారంలో వచ్చాక అమలు చేస్తామన్నారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేశ్, డీసీసీ కార్యనిర్వహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు గజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిముద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



చించోలిలో మాట్లాడుతున్న రాథోడ్ ప్రకాశ్

ఖాళీ ప్లేట్లతో అంగన్‌వాడీల నిరసన

కైలాస్‌నగర్: తమ సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మె మంగళవారంతో తొమ్మిదవ రోజుకు చేరింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ఖాళీప్లేట్లతో తమ నిరసన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ స్పందించి తమ సమస్యల పరిష్కారంపై స్పష్టమైన ప్రకటన చేసే వరకు తమ ఆందోళనను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

ఇంద్రవెల్లి: అంగన్‌వాడీల కార్యకర్తలు సమ్మె కొనసాగుతోంది. మంగళవారం వారు ఖాళీ ప్లేట్లతో నిరసన తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు సుభద్ర, ఆత్రం నాగుబాయి, కమలబాయి, అనిత, సులోచన, రాంబాయి, దేవుబాయి, కుసువర్ధ తదితరులు ఉన్నారు.

సిరికొండ: వినాయకచవితి రోజు అంగన్‌వాడీలు సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో రోడ్డు ఊడ్చి నిరసన తెలిపారు. సోమవారం వీరికి బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. మండల అధ్యక్షులు అమోల్, రఘురాం, యాదవ్‌రావు, అమృత్‌రావు, సుధాకర్, సిడాం నాగోరావ్ పాల్గొన్నారు.

తాంసి: భీంపూర్‌లో చేపట్టిన సమ్మెలో అంగన్‌వాడీలు ఖాళీ ప్లేట్లతో నిరసన తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు వెంకటమ్మ, మీరాబాయి, గంగమ్మ, దేవత నర్సమ్మ ఉన్నారు.

ఇచ్చోడ: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రలోని నిర్వహిస్తున్న అంగన్‌వాడీ నిరవధిక సమ్మెలో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం 9 రోజుల నుంచి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి స్రిర దేవేందర్, మండల కార్యదర్శి కల్లెపెల్లి గంగయ్య, మహిళా జిల్లా కార్యదర్శి చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



ఖాళీ ప్లేట్లతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మెకు సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ మద్దతు తెలిపారు. నాయకులు దేవేందర్, కీర్తి రమణ, ఆవుల రవీందర్, ఆవుల చంద్రకళ, హేమలత, సుశీల, భాగ్యరాణి, సంగీత, కృష్ణవేణి ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకమవ్వాలి

తలమడుగు: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఏకమవ్వాలని బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, బోథ్ అసెంబ్లీ ఆధ్యక్షులు చిలుముల పంచాక్షరి పిలుపునిచ్చారు. మండలంలోని రుయ్యాడి గ్రామంలో మంగళవారం పార్టీ జెండా ఆవిష్కరించారు. జిల్లా ఇన్‌చార్జి రమేశ్, బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి జంగు బాపు, జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్, జిల్లా మహిళా కన్వీనర్ ప్రేమకల, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్, వెట్టి దేవిదాస్, మీన, సంతోష్, మిలింద్ కుమార్, అరవింద్, సంజీవ్, సునీల్ కాంబ్లీ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

ఇచ్చోడ: మండలంలోని కామగిరి పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ తొడసం భీంరావు సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులు రూ.20 లక్షలతో భవన పనులు నిర్మించనున్నట్లు తెలిపారు. గ్రామస్తులు ఏనుగు కిష్టారెడ్డి, నక్కల రమణారెడ్డి, కడదారపు ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

తలమడుగు: మండలంలోని లచ్చంపూర్, సకినాపూర్, బరంపూర్, దేవపూర్, గ్రామాల్లో పత్తి, సోయాబీన్, మిర్చి పంటలను మంగళవారం శాస్త్రవేత్తలు డాక్టర్, రాజశేఖర్, మోహన్‌దాస్, పంటలను పరిశీలించారు. పత్తి, సోయా తదితర పంటలకు పురుగు సోకితే దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు. రైతులు, గ్రామస్తులు ఉన్నారు.

గీతాముఖర్జీ పోరాట ఫలితమే మహిళా బిల్లు

ఎదులాపురం: మాజీ ఎంపీ గీతా ముఖర్జీ పోరాట ఫలితంగానే 33 శాతం మహిళా బిల్లు ఆమోదం పొందిందని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ముడుపు నలినిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ కార్యాలయంలో మహిళా బిల్లు ఆమోదం నేపథ్యంలో మంగళవారం గీతా ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1996లో పార్లమెంటేరియన్ గీతా ముఖర్జీ మహిళా బిల్లు గురించి ఎంతగానో పోరాటం చేశారన్నారు. తారాబాయి, సునీత, లక్ష్మీబాయి, గిరీష, శారద ఉన్నారు.

బాధ్యతలు స్వీకరణ

తాంసి: మండలంలోని పలు పాఠశాలలకు బదిలీపై వచ్చిన హెచ్ఎంలు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. పొన్నారి హెచ్ఎంగా రాజశంకర్, తాంసి పాఠశాల హెచ్ఎంగా శ్రీకాంత్, కప్పర్ల పాఠశాల హెచ్ఎంగా ఆనంద్ బాధ్యతలు చేపట్టారు. వీరిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు సన్మానించారు. సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ రఘు తదితరులు ఉన్నారు.

గుంతలు పూడ్చివేత

తాంసి: పొన్నారి నుంచి రాంపూర్ గ్రామ సమీపంలో ఉన్న బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలను మంగళవారం పొన్నారి వాసి ముచ్చ రఘు పూడ్చి వేయించాడు. ఈ సందర్భంగా రఘుకు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

సిరికొండలో..

సిరికొండ: సిరికొండ-ఇచ్చోడ రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లు, రోడ్డుపై ఉన్న గుంతలను మట్టి పోసి పూడ్చివేశారు. ప్రయాణికుల ఇబ్బందులు గుర్తించిన ప్రైవేట్ వాహన డ్రైవర్లు మంగళవారం గుంతలు పూడ్చివేశారు.

గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

తాంసి/తలమడుగు: గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని ఆదిలాబాద్ రూరల్ సీఐ సైదారావు గణేశ్ సూచించారు. తాంసి పోలీస్‌స్టేషన్ ఆవరణలో వివిధ గ్రామాల గణేశ్ మండపాల నిర్వాహకులతో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధలను నిర్వాహకులకు తెలియజేశారు. నిమజ్జన శోభాయాత్రో మూడు బాక్సుల కంటే ఎక్కువ డీజేకు అనుమతి లేదన్నారు. ఎస్సై శివరాం, సర్పంచులు కృష్ణ, సదానంద్, వెంకన్న, మహేందర్ ఉన్నారు. తలమడుగులో గణేశ్ నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆదిలాబాద్ రూరల్ సీఐ సైదారావు, ఎస్సై ధనశ్రీ మాట్లాడారు. పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని గణేశ్ మండపం వద్ద పూజలు చేశారు. సర్పంచులు, అనిల్, అశోక్, శివమణి, సంతోశ్, జైపాల్ పాల్గొన్నారు,

ఆగిన పనులు.. ప్రజలకు అవస్థలు



జైనథ్: మండలంలోని తరోడ గ్రామ సమీపంలో 353-బి జాతీయ రహదారిపై వంతెన కుంగిన విషయం తెలిసిందే. అయితే బ్రిడ్జి మీదుగా రాకపోకలను అధికారులు నిషేధిస్తూ బ్రిడ్జి కింద తరోడ వాగుపై వేసవిలో తాత్కాలిక వంతెన ఏర్పాటు చేశారు. బస్సులు, ఆటోలు, బైక్‌ల రాకపోకలు కొనసాగాయి. ఇటీవల కురిసిన వర్షాలకు వంతెన కుంగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిరాల-కంఠ-లాండ సాంగ్వి మీదుగా ఆదిలాబాద్ వెళ్లాల్సి రావడం, దూరభారం, ఇరుకు రోడ్డుపై ఇక్కట్లు పడుతున్నారు. అయితే ఇటీవల జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో తాత్కాలిక వంతెన పనులు ప్రారంభించినా భారీ వర్షాలకు పనులు ఆగిపోయాయి. బేల, జైనథ్ మండలవాసులతోపాటు మహారాష్ట్ర ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో కుంగిన పాత వంతెన మీదుగా నిత్యం ప్రయాణాలు చేస్తున్నారు. ప్రమాదమని తెలిసినా కాలినడకన దాటుతున్నారు. పూర్తిస్థాయిలో రోడ్డు, బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం నిధులు విడుదల చేసినప్పటికీ, ఇంకా పనులు ప్రారంభం కాలేదు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఆదిలాబాద్‌టౌన్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ జాకిర్ హుస్సేన్ అన్నారు. మంగళవారం ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కళాశాలలో రసాయన విభాగం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యంతో ఓజోన్ పొర దెబ్బతిని మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందన్నారు. ఓజోన్ పొరకు రంధ్రాలు ఏర్పడడంతో అతినీలలోహిత కిరణాలు మానవుడి శరీరంపై పడి అనారోగ్యం బారిన పడతారని తెలిపారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటి కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. యూకేసీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, అకాడమిక్ కోఆర్డినేటర్ రఘునాథ్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



బహుమతులు అందిస్తున్న వైస్ ప్రిన్సిపాల్

మండల సాధనకు కలిసికట్టుగా పోరాడాలి

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని పిప్పల్‌ధరి మండలం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలని పిప్పల్‌ధరి మండల సాధన కమిటీ అధ్యక్షుడు తెలంగ్ బాపురావ్ పిలుపునిచ్చారు. మండలంలోని లోహర గ్రామంలో సర్పంచ్ ఆత్రం అనసూయ సోము అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బాపురావ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోహర, జాంగూడ, ఎస్సీగూడ, సాలెగూడ, చిలటిగూడ, శివగూడ, తదితర గ్రామాలకు దూరభారాన్ని తగ్గించి, ప్రభుత్వ సేవలందేలా పిప్పల్‌ధరిని కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలన్నారు. సలహాదారుడు తెలంగ్ అజయ్ కుమార్, గ్రామాల పటేళ్లు మర్సుకోల మాణిక్‌రావ్, గణేశ్, గైక్వాడ్ అంబదాస్, బాపురావ్, సోయం రాంషావ్, మెస్రం భీంరావ్, పెందుర్ మారుతి, మర్సుకోల భీంరావ్, దౌలత్, మెస్రం కాశిరావ్, కేశవ్, పంద్ర జంగు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

తలమడుగు: మండలంలోని కొత్తూరుకు చెందిన పెట్ల మయాకర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు అవార్డు పొందిన సందర్భంగా జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి ఆయన్ను మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో ప్రకాశ్‌రావు, కౌన్సిలర్ శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, కళ్యాణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.